# కేంద్ర నిధులతో రాష్ట్రాలు అభివృద్ధి చెందాయి

- మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ పార్టీని గెలిపించండి
- నర్సాపూర్ మున్సిపల్ పీఠంపై విజయం కమలంపైనే విశ్వాసం
- కాంగ్రెస్ ప్రభుత్వం లో అనేక కుంభకోణాలు జరిగాయి
- రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు
- ఇందిరమ్మ ఇల్లు అందరికీ ఇవ్వాలి
- ఎంపీ రఘునందన్ రావు

10




తెలుగు డిజిటల్ దినపత్రిక

# సిరి

...People Voice | www.siridaily.com

శనివారం, ఫిబ్రవరి 7, 2026 | సంపుటి-2 సంచిక-49 పేజీలు-16

The Largest Readers Local Digital Daily






# లోకాయుక్తకు చేరిన
# సోలార్ కేసు!

- పంచాయతీలకు పన్ను ఎగవేతపై ఫిర్యాదు
- సిరి కథనాలతో కదలిక

ఈనెల 9న విచారణకు ఆదేశం



సోలార్ కంపెనీల భాగోతాన్ని బట్టబయలు చేసేందుకు రంగం సిద్ధమైంది. మెదక్ జిల్లా టేక్మాల్ మండలంలో ఏర్పాటు చేసిన సోలార్ కంపెనీలు ఇష్టారీతిగా, అడ్డగోలుగా వ్యవహరిస్తూ ప్రభుత్వ భూములను కబ్జా చేసిన ఆరోపణలు వెల్లువెత్తాయి. అంతేగాకుండా పంచాయతీలకు పన్ను కట్టకుండా సర్కారు సొమ్ముకు ఎగనామం పెట్టిన విషయాలను సిరి దినపత్రిక వరుస కథనాలను ప్రచురించింది. సోలార్ కంపెనీ వ్యవహారంపై తహసీల్దార్ మొదలు జిల్లా కలెక్టర్ వరకు ఎలాంటి చర్యలు తీసుకోక పోవడంతో అధికారులంతా యజమానులతో కుమ్మక్కయ్యారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ విషయాన్ని సైతం సిరి పత్రిక పతాక శీర్షికన ప్రచురించినా అధికారుల్లో చలనం రాలేదు. దీంతో లోకాయుక్తను ఆశ్రయించగా తీవ్రస్థాయిలో స్పందన వచ్చింది. ఈనెల 9వ తేదీన విచారణకు సిద్ధం కావాలని ఆదేశాలు జారీ చేసింది. - టేక్మాల్, ఫిబ్రవరి 6(సిరిన్యూస్)

9



# వచ్చేది మన ప్రభుత్వమే

- మాజీ మంత్రి హరీష్ రావు
- ఇస్నాపూర్ మున్సిపల్ ఎన్నికలపై రివ్యూ మీటింగ్

9

## నర్సాపూర్‌లో బీఆర్ఎస్ హయాంలో చేసిన అభివృద్ధి కనిపిస్తుంది

- మీరు చేసిన అభివృద్ధి చూపించండి
- కాంగ్రెస్, బీజేపీ చేసింది ఏమి లేదు
- ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి

10




- బల్దియాల్లో దూకుడు పెంచిన ప్రధాన పార్టీలు
- అభివృద్ధి, సంక్షేమ పథకాలనే నమ్ముకున్న కాంగ్రెస్
- ప్రధాని మోదీ ఇమేజ్ గెలిచేందుకు బీజేపీ పార్టీ ప్రయత్నాలు
- గతంలో చేసిన అభివృద్ధే గట్టెక్కిస్తుందన్న ధీమాలో బీఆర్ఎస్
- హోరెత్తిస్తున్న ప్రచారంతో
- హీటెక్కుతున్న గల్లీ రాజకీయం

# ఢీ అంటే ఢీ

మున్సిపల్ ఎన్నికల బరిలో ప్రధాన పార్టీలు తమ ప్రచారాన్ని హోరెత్తిస్తున్నాయి. ఆయా వార్డుల్లో పట్టు బిగించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి, సంక్షేమ పథకాలనే నమ్ముకుని ప్రచారాన్ని ముమ్మరం చేసింది. బీజేపీ ప్రధాని మోదీ ఇమేజ్ ను అడ్డంపెట్టుకుని మున్సిపల్ పీఠాలను కైవసం చేసుకోవాలని ప్రయత్నాలు మొదలు పెట్టింది. ఇక బీఆర్ఎస్ పార్టీ గతంలో చేసిన అభివృద్ధే తమ అభ్యర్థులను గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేస్తోంది.

మెదక్ ప్రతినిధి, ఫిబ్రవరి 06 (సిరి న్యూస్)

8





# ఆరు గ్యారెంటీల పేరుతో మోసం

- **పథకాల ఆశ చూపి ప్రజలను మభ్యపెట్టిన కాంగ్రెస్ సర్దార్**
- **మూడవ వార్డులో జోరుగా ప్రచారం**
- **చైర్మన్ పీఠం మాదే**
- **మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి**

**రామాయంపేట, ఫిబ్రవరి 6 (సిరి న్యూస్) :** ఆరు గ్యారెంటీ పథకాల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను తీవ్రంగా మోసం చేసిందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని మూడవ వార్డులో బుధవారం ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ (బీఆర్ఎస్) అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను కోరారు. రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో 12 వార్డులు ఉన్నాయి. అన్ని వార్డులలో టిఆర్ఎస్ అభ్యర్థులు పోటీలో నిలబడ్డారు. అందరూ అభ్యర్థులతో ఆమె సమావేశం అయ్యారు. ఎన్నికలు, గెలుపు పై సమావేశం నిర్వహించా రు. మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు మూడు సంవత్సరాలు పూర్తవుతున్నా, ఎక్కడా చెప్పుకోదగ్గ అభివృద్ధి కనిపించడంలేదన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో ఒక్కదానిని కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. ప్రజల ఆశలపై నీళ్లు చల్లుతూ, హామీలకే పరిమితమైన పాలన కొనసాగుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రోజురోజుకు రాష్ట్రంలో సమస్యలు పెరుగుతున్నాయని, ధరలు పెరుగుతూ ప్రజలపై భారంగా మారుతున్నాయని తెలిపారు. రైతులు, మహిళలు, యువత, పేద వర్గాల సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. అభివృద్ధి పనులు నిలిచిపోయి, ప్రజలకు మౌలిక సదుపాయాలు కూడా సరిగా అందడం లేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో రామాయంపేటతో పాటు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను గుర్తు చేస్తూ, అప్పట్లో జరిగిన పనులు నేటి కాంగ్రెస్ పాలన వైఫల్యాలను స్పష్టంగా చూపిస్తున్నాయని పేర్కొన్నారు. పట్టణ అభివృద్ధి, రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి సమస్యల పరిష్కారంలో బీఆర్ఎస్ పాలన ప్రజలకు మేలు చేసిందన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలకు తగిన బుద్ధి చెప్పాలని, బీఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని పద్మాదేవేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. అభివృద్ధి, సంక్షేమం, ప్రజల పక్షాన నిలిచే పార్టీ బీఆర్ఎస్ మాత్రమేనని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. రామాయంపేట మున్సిపాలిటీ 12 వార్డులు టిఆర్ఎస్ అభ్యర్థులు.. ఒకటో వార్డు పాతూరి అనసూయ. రెండో వరదో కో క్కు ప్రవీణ్ కుమార్, మూడో వార్డు లంబాడి లంబాడి గూగులోతు శ్రీనివాస్, నాలుగు వార్డు అభ్యర్థి పాతూరి ప్రభావతి ఐదో వార్డ్ అభ్యర్థి చౌదరి చరిత, ఆరో వార్డు అభ్యర్థి మద్దూరు భాను, ఏడవ వార్డు ఎర్రం చంద్రం, ఎనిమిదో వార్డు మంగలి బాలకృష్ణ, 9వ వార్డు బసన్నపల్లి మల్లేశం, పదవ వార్డు మద్దెలే మాధవి, 11 వ వార్డు మోతు కు స్వరూప 12వ వార్డు పొట్టి విజయలక్ష్మి యాదగిరి లతో పద్మ దేవేందర్ రెడ్డి సమావేశం అయ్యారు. ప్రచార సమావేశంలో నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ కం టా రెడ్డి తిరుపతిరెడ్డి, బాధే చంద్రం, హస్నుద్దీన్ , జియా ,జమ్ము .వాసి ,గొల్ల రాజు ,శివ ,వంశీ ,శ్రీకాంత్ ,ప్రవీణ్ ,శ్రవణ్ ,భాస్కర్ పాలుగొన్నారు.












# కాంగ్రెస్ గెలుపుతోనే 26వ వార్డు అభివృద్ధి

- **గెలుపే లక్ష్యంగా ముందుకు ఇంటింటి ప్రచారంతో జోరందుకున్న కొర్వి రాములు**

**మెదక్ ప్రతినిధి, ఫిబ్రవరి 06( సిరి న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న నేపథ్యంలో ప్రజలు హస్తం గుర్తును ఆదరించి వార్డులో నెలకొన్న సమస్యలను పరిష్కరించుకోవడానికి తమకు ఓటు వేసి గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 26 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి కోర్వి రాములు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.మున్సిపాల్ ఎన్నికల్లో భాగంగా 26 వార్డులో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థి కొర్వి రాములు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా ఓటర్లకు తమకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వార్డు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున తనను గెలిపిస్తే తమ వార్డును అభివృద్ధి పథంలో తీసుకపోతానని అయన పేర్కొన్నారు.ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ పథకం ద్వారా ఇండ్ల నిర్మాణం చేపట్టింది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు. 200 యూనిట్ల వరకు ఫ్రీ కరెంటును మహిళలకు ఉచిత బస్సు సౌకర్యము, డ్వాక్రా గ్రూపు మహిళలకు వడ్డీ లేని రుణాలను కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే జరుగుతుందని ఈ పథకాలన్నిటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అయన కోరారు. 26వ వార్డులో అభివృద్ధిలో ముందుకు పోవాలంటే కేవలం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపించాలని అయన కోరారు.వార్డులలో ఇచ్చిన వాగ్దానాలు హామీలను నెరవేర్చడంతో చిత్తశుద్ధితో ముందుకు సాగుతానని అయన తెలిపారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేర్చడంలో సేవకునిగా పని చేస్తానని పారదర్శకంగా అందరి పట్ల సానుకూలంగా ఉంటూ వార్డు అభివృద్ధి ధ్యేయంగా ముందుకు పోతానని అయన తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మున్నా, అమీరొద్దీన్, శ్యాం సుందర్,నయిమోద్దిన్, కరాటే శివ తదితరులు పాల్గొన్నారు.











# పదవ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి ఎనిశెట్టి శ్రీవాణి అశోక్ గుప్తా ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

- **కదం తొక్కిన మహిళలు..**
- **మహంకాళి దేవాలయంలో**

**మైనంపల్లి ప్రత్యేక పూజలు**

**రామాయంపేట, ఫిబ్రవరి 6 (సిరి న్యూస్)** రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని పదవ వార్డులో శుక్రవారం నాడు మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పర్యటించారు.. 12వ వార్డు అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎనిశెట్టి శ్రీవాణి అశోకు గుప్తా ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ముందుగా మహంకాళి దేవాలయంలో మైనంపల్లి హనుమంతరావు ప్రత్యేక పూజలు చేశారు అక్కడికి పెద్ద సంఖ్యలో చేరుకున్న మహిళలను, ప్రజలను హనుమంతరావు ఆప్యాయంగా పలకరించారు. అక్కడినుండి ప్రచార ర్యాలీ బయలుదేరింది... అనంతరం జరిగిన సమావేశంలో మైనంపల్లి హనుమంతరావు మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎన్నికల్లో వేరే పార్టీల వారు వచ్చి మోసపూరితమైన మాటలు చెప్పి తమ వైపుకు తిప్పుకోవడానికి చూస్తారని, అలాంటి వారిపట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేస్తే అభివృద్ధి సాధ్యపడుతుందని తెలిపారు.. 12వ వార్డు అభ్యర్థి ఎనిశెట్టి శ్రీవాణి అశోక్ గుప్తా కు ఓటు వేసి దీవించాలని, ఆయన వెంట తాను ఎప్పటికీ ఉంటానని తెలిపారు. టిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలు అధికారంలో ఉండి, రామాయంపేట అభివృద్ధికి ఎంత మాత్రం కృషి చేయాలని విమర్శించారు. ప్రస్తుతం ఎన్నికలకు ఏ మొహం పెట్టుకొని ఓట్లు అడగడానికి టిఆర్ఎస్ నాయకులు వస్తున్నారు.. ప్రజలకు వివరించాలని ఆయన సూచించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున అభివృద్ధి మాతోని సాధ్యపడుతున్నదన్నారు. ఎన్నికల్లో తాము మున్సిపల్ చైర్మన్ బెజవాడ నాగరాజు సతీమణి శ్యామలను ఎంపిక చేసామని. ఆమె ఆధ్వర్యంలో మున్సిపాలిటీ మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ ప్రచార సభలో మున్సిపల్ ఇంచార్జి మైపాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సరాపు యాదగిరి, గజవాడ నాగరాజు గుప్తా, యాద నాగరాజు, నాగేశ్వర్ రెడ్డి, ఎనిశెట్టి పెద్ద సంతోష్, ప్రకాష్, దామోదర్, తో పాటు పలువురు పాల్గొన్నారు.







# కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రశ్నిస్తే అక్రమ కేసులు

- ఎన్ని కేసులు పెట్టుకున్న భయపడే ప్రసక్తి లేదు..
- మల్లేశం మంచి మనిషి..
- అతన్ని గెలిపించండి...
- వార్డును అభివృద్ధి పరుస్తాడు..



**రామాయంపేట, ఫిబ్రవరి 6 (సిరి న్యూస్) :** రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రశ్నించే వారిపట్ల అక్రమ కేసులు బనాయిస్తూ, ప్రజల సంక్షేమాన్ని పూర్తిగా మర్చిపోయిందనీ శాసనసభ మాజీ డిప్యూటీ స్పీకర్, మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా ఆమె రామయంపేట మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో కౌన్సిల్ అభ్యర్థి బసవన్నపల్లి మల్లేశం కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో ఆమె మాట్లాడుతూ రామాయంపేట పట్టణం గతంలో తన హాయంలో జరిగిన అభివృద్ధి పనులు తప్ప కొత్తగా ప్రస్తుత ఎమ్మెల్యే ఒరిగే పెట్టింది ఏదీ లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు హామీలను ప్రజలకు ఇచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు అబద్ధపు వాగ్దానాలు ఇచ్చి అధికారం సంపాదించారన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి తప్ప రేవంత్ రెడ్డి మూడేళ్ల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం లో జరిగిందంటూ ఏమీ లేదన్నారు. ప్రభుత్వ అసమర్థతను, చేతకానితనాన్ని ప్రశ్నించే వ్యక్తుల పట్ల అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపిస్తున్నారని మండిపడ్డారు. కెసిఆర్ హాయంలో చేసిన సంక్షేమ పథకాలు తప్ప ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకులో ఇలాంటి సంక్షేమం లేదన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలు ఒక్కటి కూడా రేవంత్ రెడ్డి నెరవేర్చ లేదన్నారు.. టిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జి కాంటారెడ్డి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలను నిలువునా దోచుకుంటున్నదనీ, ఈ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని తిరుపతి రెడ్డి సూచించారు. తొమ్మిదవ వార్డు అభ్యర్థి మల్లేశం మాట్లాడుతూ ప్రజలు తనకు అవకాశం ఇవ్వాలని కోరారు. మీ అందరికీ అందుబాటులో ఉంటానని, మీ సమస్యలను తీర్చుతానని, మీరందరూ ఆశీర్వదించాలని మల్లేశం అభ్యర్థించారు.. ఇంకా సమావేశంలో పార్టీ నాయకులు బసన్నపల్లి రాజు పాల్గొన్నారు.



---







## 6వ వార్డులో కాశి కారు కేసీఆరే..
# కావాలంటున్న ప్రజలు



**తూప్రాన్, ఫిబ్రవరి 6 (సిరి న్యూస్) :** తూప్రాన్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ తరపున శుక్రవారం రోజు 6వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిని కొక్కొండ సమతా కాశిరెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు మన కాలనీ అభివృద్ధి జరగాలంటే కారు గుర్తుకే మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను ప్రభావితం చేశారు మీ కన్నా చిన్నవాళ్ళం పెద్ద మనసుతో మమ్మల్ని ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాలని గత పాలకులు 6వ వార్డు కు చేసిన పనులు ఎక్కడివి అక్కడే ఎలా ఉన్నాయో గమనించాలని మన కాలనీకి జరిగిన అన్యాయాన్ని దృష్టిలో పెట్టుకొని కలిసికట్టుగా మనమందరం ఒకటై అన్నా తమ్ముళ్లు అక్క చెల్లెలు గౌరవ పెద్దలు కారు గుర్తుకు ఓటు వేసి బి ఆర్ ఎస్ పార్టీ నుండి పోటీ చేస్తున్న మీ కొక్కొండ సమతా కాశిరెడ్డిని మీ అమూల్యమైన ఓట్లు వేసి మమ్మల్ని ఆశీర్వదించి గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు ప్రచారంలో పాల్గొన్న 6వ వార్డు ప్రజలు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు.




# రామాయంపేట అభివృద్ధి కావాలంటే
# బీజేపీ అభ్యర్థులను గెలిపించండి

- రామాయంపేట వెనుకబాటుకు కారణం కాంగ్రెస్, బీఆర్ఎస్ లు
- పట్టణంలోని 5 వ వార్డులో బిజెపి జోరుగా ప్రచారం
- ప్రతిరోజు విరామం లేకుండా
- ర్యాలీలు, సమావేశాలు
- పబ్బ చంద్రకళ సత్యనారాయణ గుప్తా గెలుపు తథ్యం
- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాగి రాములు

**రామాయంపేట, ఫిబ్రవరి 6 (సిరి న్యూస్) :** రామాయంపేట పట్టణం అన్ని రంగాల్లో విఫలం చెందడానికి ప్రధాన కారణం కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీ ల అని , ప్రస్తుత ఎన్నికల్లో ఆ రెండు పార్టీలకు పుట్టగతులు ఉండవనీ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాగి రాములు స్పష్టం చేశారు.. విశ్వహిందూ పరిషత్ జిల్లా శాఖ అధ్యక్షుడు, సేవా గుణం కలిగిన వ్యక్తి పబ్బ సత్య నారాయణ గుప్తా సతీమణి పబ్బ చంద్రకళ రోజు రోజుకు ప్రచారం ముమ్మరంగా సాగిస్తుంది. 5వ వార్డులో మున్సిపల్ కౌన్సిలర్ గా పోటీ.. చేస్తున్న ఆమెకు అన్ని వర్గాల ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. ఆమెకు నీరాజనాలు.. పెద్ద ఎత్తున మద్దతు పలుకుతున్న అన్ని వర్గాల ప్రజలు.. రామాయంపేట పట్టణ సమగ్ర అభివృద్ధే బిజెపి పార్టీ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటికి శాశ్వత పరిష్కారాలు చూపడమే బిజెపిపార్టీ విధానమని . ప్రజల విశ్వాసం, మద్దతుతో ఈ మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి పార్టీ ఘన విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జి నందిగామ సర్పంచ్ ఆకుల స్వప్న రమేష్ ,బిజెపి స్టేట్ కౌన్సిల్ సభ్యులు రాగి రాములు ,బిజెపి మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుల చింతల శేఖర్, పట్టణ అధ్యక్షులు అవినాష్ రెడ్డి ,పట్టణ ప్రధాన కార్యదర్శి మన్నే ప్రవీణ్ రాజ్ ,అక్కన్నపేట సర్పంచ్ బక్కయ గారి యాదగిరి,వెలముల రమేష్, బిజెపి రాష్ట్ర నాయకులు వెలముల సిద్దరములు, దయానంద రెడ్డి, మార్కు దోమకొండ రాములు మరియు,వైశ్య సంఘం,నాయకులు ఇతర నాయకులు పాల్గొన్నారు..











# మీ బిడ్డగా ఆదరించండి..అభివృద్ధి నా బాధ్యత

## 12వ వార్డు అభ్యర్థి ఆకుల సంగీతఆంజనేయులు

**గుమ్మడిదల రూరల్, ఫిబ్రవరి 6 (సిరి న్యూస్) :** గుమ్మడిదల మున్సిపాలిటీలోని 12వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి ఆకుల సంగీత ఆంజనేయులు మద్దతుగా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు చేపట్టిన ఎన్నికల ప్రచారం హోరెత్తుతుంది 12వ వార్డులో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా బరిలో నిలిచిన ఆకుల సంగీత ఆంజనేయులు తన ప్రచార పర్వంలో అభ్యర్థుల కంటే వేగంగా ముందుకు దూసుకుపోతున్నారు. శుక్రవారం ఉదయం 12వ వార్డులోని ప్రతి గల్లీలోనూ ఇంటి ఇంటికి తిరుగుతూ ఆమె ఓటర్లను తనకు ఓటు హక్కు ద్వారా గెలిపించాలని విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు . ఈ సందర్భంగా ఆమెకు మహిళలు స్వాగతం పలుకుతున్నారు. పార్టీ పరంగా టికెట్ వచ్చినందున మహిళలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి నీరాజనాలు పలుకుతూ సంగీతను ఆశీర్వదిస్తున్నారు. ప్రచారంలో భాగంగా ఆమె కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో అమలవుతున్న ఆరు గ్యారంటీలు వివిధ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఓట్లను అభ్యర్థిస్తున్నారు. కౌన్సిలర్ గా ఎన్నికైన అనంతరం వార్డులను అన్ని విధాల ఆదర్శంగా తీర్చి దిద్దుతానని ముఖ్యంగా స్థానికంగా ఉన్న సమస్యల పరిష్కారమే తమ లక్ష్యమని ప్రజలకు వివరిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజలలో ఉన్న సానుకూలత భారీ మెజారిటీతో గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు.

### మీ బిడగా ఆదరించండి... అభీవృద్ధి నా బాధ్యత

మీ బిడ్డగా మీ ముందుకు వచ్చా ఆదరించండి ఆశీర్వదించండి అంటూ గుమ్మడిదల 12వ వార్డ్ కౌన్సిలర్ ఆకుల సంగీత ఆంజనేయులు ఓటర్లను వేడుకుంటున్నారు.












# ఢీ అంటే ఢీ

**మున్సిపల్ ఎన్నికల బరిలో ప్రధాన పార్టీలు తమ ప్రచారాన్ని హోరెత్తిస్తున్నాయి. ఆయా వార్డుల్లో పట్టు బిగించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి, సంక్షేమ పథకాలనే నమ్ముకుని ప్రచారాన్ని ముమ్మరం చేసింది. బీజేపీ ప్రధాని మోదీ ఇమేజ్ ను అడ్డంపెట్టుకుని మున్సిపల్ పీఠాలను కైవసం చేసుకోవాలని ప్రయత్నాలు మొదలు పెట్టింది. ఇక బీఆర్ఎస్ పార్టీ గతంలో చేసిన అభివృద్ధే తమ అభ్యర్థు లను గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేస్తోంది.**

- బల్దియాల్లో దూకుడు పెంచిన ప్రధాన పార్టీలు
- అభివృద్ధి, సంక్షేమ పథకాలనే నమ్ముకున్న కాంగ్రెస్
- ప్రధాని మోదీ ఇమేజ్ గెలిచేందుకు బీజేపీ పార్టీ ప్రయత్నాలు
- గతంలో చేసిన అభివృద్ధే గట్టెక్కిస్తుందన్న ధీమాలో బీఆర్ఎస్
- హోరెత్తిస్తున్న ప్రచారంతో.. హీటెక్కుతున్న గల్లీ రాజకీయం

**మెదక్ ప్రతినిధి, ఫిబ్రవరి 06 (సిరి న్యూస్):** మున్సిపల్ ఎన్నికలపై ప్రధాన పార్టీలు పట్టుబిగిస్తు న్నాయి. అభ్యర్థుల లెక్క తేలిపోవడంతో డీ అంటే డీ అంటూ హోరాహోరీగా ప్రచారానికి దిగుతున్నాయి. పోలింగు సమయం దగ్గర పడడంతో పార్టీలు మరింతగా దూకుడు పెంచుతు న్నాయి. చివరి సమ యంలో ముఖ్యనేతలతో ప్రచారం చేయించేందుకు. అభ్యర్థులు సిద్ధమవుతున్నారు. స్థానికంగా అందుబాటులో ఉన్న ఎంపీ, ఎమ్మెల్యేలతో పాటు మాజీ ఎమ్మెల్యే లు జిల్లా, రాష్ట్ర స్థాయి నేతలు ప్రచారం చేపడుతున్నారు.మెదక్ జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీ పరిధిలో 75వార్డులున్నాయి.వార్డులకు 112 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారు. తమ అభ్యర్థులను గెలిపిం చుకునేందుకు ప్రధాన పార్టీలు పోటాపోటీగా ప్రయ త్నాలు చేస్తున్నాయి. ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకున్న ప్రచార రథాలతో పాటు డీజేలతో గల్లీల్లో ప్రచారాన్ని చుట్టేస్తు న్నారు. ఆయా పట్టణాల్లో ఎటు చూసినా బల్దియా ఎన్నికల లోల్లే కనిపి స్తోంది. మద్దతుదారులు, కుటుంబ సభ్యులతో అభ్యర్థులు ఇంటింటా ప్రచారం చేస్తుం డగా పార్టీ శ్రేణులు, నేతలు ర్యాలీలు, సమావేశాలు నిర్వహిస్తూ ఓటర్లను ఆకట్టుకునేందుకు ముమ్మర ప్ర యత్నాలు చేస్తున్నారు. ప్రతీ వార్డులో తీవ్రమైన పోటీ ఉండడంతో ఓటర్ల మద్దతు కోసం అభ్యర్థులు పడరాని పాట్లు పడుతు న్నారు. అయితే అందరికి జై అంటున్న ఓటర్లు ఎవరికి మద్దతుగా నిలుస్తారో అంతుచిక్కని పరిస్థితి ఉందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. గల్లీలో అభ్యర్థులు ప్రచారంతో హోరె త్తించడంతో మున్సిపల్ రాజకీయం హీటెక్కుతోంది.

## పథకాలే ప్రచారస్త్రాలు

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలనే నమ్ము కుంటున్న కాంగ్రెస్ ప్రజల్లోకి వెళుతూ ప్రచారానికి దిగుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వా త రెండేళ్లలో చేపట్టిన పథకాలను గుర్తు చేస్తూ ఓటర్ల మద్దతును కూడగడుతున్నారు. ముఖ్యంగా మహాలక్ష్మి పథకం కింద ఫ్రీ బస్సు, రూ.500లకే గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇళ్లు, గృహజ్యోతి, రైతుభరోసా పథకాలతో పాటు స్థానిక సమస్య లపై ప్రత్యేక దృష్టిని సారిస్తున్నారు. అధికార పార్టీ కావడంతో గెలిపిస్తే మరింతగా అభివృద్ధిని చేసి చూపుతామంటూ నమ్మబలుకుతున్నారు. అయితే కొన్ని పథకాలు పూర్తి స్థాయిలో అమలు కాక పోవడంతో క్షేత్ర స్థాయిలో అక్క డక్కడ కొంత వ్యతిరేకత వ్యక్తమవుతున్నట్లు తెలుస్తోంది.

## బీజేపీ నోటా ప్రధాని మాట

వరుస విజయాలతో జోష్ లో ఉన్న బీజేపీ మున్సిపాలిటీని తన ఖాతాలో వేసుకునేందుకు ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తోంది. ప్రధా నంగా మోదీ ఇమేజ్ మున్సిపల్ ఎన్నికల్లో గ టెక్కేందుకు వ్యూహరచన చేస్తోంది. అలాగే స్థానిక ఎంపీ, మద్దతుతో ఓట్లు రాబట్టాలని ఆ పార్టీ ప్లాన్ చేస్తోంది. పార్టీ అభ్యర్థుల తరపున వార్డుల్లో ప్రచారం చేస్తున్న ఎంపీ, అధికార కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను ఇరుకున పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో రాష్ట్ర ప్రభుత్వం సోకులు చేస్తుందన్న ప్రచారానికి దిగుతున్నారు. బీజేపీ అభ్యర్థులను గెలిపిస్తే వార్డుల అభివృద్ధికి అదనంగా నిధులు కేటాయిస్తామంటూ హామీలు గుప్పిస్తున్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో ఏ వార్డులో చూసినా బీజేపీ అభ్యర్థుల నోటా ప్రధాని మాటనే వినిపి స్తోంది. అయితే మోదీ ఇమేజ్ ను నమ్మి కుంటున్న బీజేపీ పెద్దగా అభివృద్ధి, సంక్షేమ పథకాల జోలికి వెళ్లినట్లు కనిపించడం లేదంటున్నారు.

## అధికారంలో లేకపోయినా అదే ధీమా



ఉద్యమ పార్టీగా చెప్పుకునే బీఆర్ఎస్ అధి కారానికి దూరమైన అదే దీమాలో కనిపి స్తోంది. జిల్లాలోని అన్ని వార్డుల్లో అభ్యర్థులను నిలిపిన బీఆర్ఎస్ మంచి జోష్ కనిపిస్తోంది. పలు వార్డుల్లో సులువుగా గెలు స్తామంటూ ధీమా వ్యక్తమవుతోంది. గత ప్రభు త్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులే గట్టెక్కిస్తాయంటూ పార్టీ శ్రేణులు చెబుతున్నారు. ముఖ్యంగా జిల్లా తో పాటు కలెక్టరేట్, మెడికల్ కళాశాల, రైలు, రోడ్ల విస్తరణ, సెంట్రల్ లైటింగ్, పార్కుల అభివృద్ధి లాంటి పనులే తమ గెలుపునకు కారణమవుతాయని బీఆర్ఎస్ అభ్యర్థులు చెబుతున్నారు. అధికారం కోల్పోయిన క్యాడర్ కొంత బలంగానే కనిపించడంతో అధికార కాంగ్రెస్ పార్టీకి దీటుగా అభ్యర్థులను బరిలో దింపింది. దీనికి తోడు మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు అనుభవం, పలుకుబడి, పరిచయాలు తోడు కావడంతో ఆ పార్టీ అభ్యర్తులు గెలుపు దీమాను వ్యక్తం చేస్తున్నాయి.



# లోకాయుక్తకు చేరిన సోలార్ కేసు!

- ఈనెల 9న విచారణకు ఆదేశం
- పంచాయతీలకు పన్ను ఎగవేతపై ఫిర్యాదు
- సిరి కథనాలతో కదలిక

**టేక్మాల్, ఫిబ్రవరి 6(సిరిన్యూస్):** సోలార్ కంపెనీల భాగోతాన్ని బట్టబయలు చేసేందుకు రంగం సిద్ధమైంది. మెదక్ జిల్లా టేక్మాల్ మండలంలో ఏర్పాటు చేసిన సోలార్ కంపెనీలు ఇష్టారీతిగా, అడ్డగోలుగా వ్యవహరిస్తూ ప్రభుత్వ భూములను కబ్జా చేసిన ఆరోపణలు వెల్లువెత్తాయి. అంతేగాకుండా పంచాయతీలకు పన్ను కట్టకుండా సర్కారు సొమ్ముకు ఎగనామం పెట్టిన విషయాలను సిరి దినపత్రిక వరుస కథనాలను ప్రచురించింది. సోలార్ కంపెనీ వ్యవహారంపై తహసీల్దార్ మొదలు జిల్లా కలెక్టర్ వరకు ఎలాంటి చర్యలు తీసుకోక పోవడంతో అధికారులంతా యజమానులతో కుమ్మక్కయ్యారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ విషయాన్ని సైతం సిరి పత్రిక పతాక శీర్షికన ప్రచురించినా అధికారుల్లో చలనం రాలేదు. దీంతో లోకాయుక్తను ఆశ్రయించగా తీవ్రస్థాయిలో స్పందన వచ్చింది. ఈనెల 9వ తేదీన విచారణకు సిద్ధం కావాలని ఆదేశాలు జారీ చేసింది. సోలార్ కంపెనీలు గ్రామ పంచాయితీలకు పన్నుఎగవేతపై అల్లాదుర్గం అసెంబ్లీ నియోజకవర్గ సాధన కమిటీ అధ్యక్షులు కంచరి బ్రహ్మం లోకయుక్తాను ఆశ్రహించాడు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఆ అంశంపై లోకాయుక్తా నోటీసులను జారి చేసిందని కంచరి బ్రహ్మం తెలిపారు. ఈనెల 9వ తేదీన లోకయుక్త కోర్టులో విచారణ జరగనుంది.మెదక్ జిల్లా టేక్మాల్ మండలంలో సోలార్ కంపనీలు గత ఎనిమిదేళ్లుగా గ్రామ పంచాయితీలకు పన్ను కట్టకుండా ఎగవేస్తున్న విషయాన్ని సిరి పత్రిక లో వచ్చిన కథనంతో ఎనిమిదేళ్లుగా సోలార్ ప్లాంట్ పన్ను ఎగవేత అనే శీర్షికతో ప్రచురించిన విషయం తెల్సిందే. సిరి పత్రికలో వరుస కథనాలు ప్రచురించిన గుట్టును సైతం రట్టు చేయడంతో సోలార్ కంపెనీలు ఒక్క కోటి 16 లక్షల పన్నులు కట్టాలని అధికారులు లెక్కలు తెల్చారు. ఈ విషయంలో పలుమార్లు సోలార్ కంపెనీలకు నోటీసులను అందజేసినప్పటికీ పన్నులన్నీ అప్పుడే చెల్లించామంటూ నిర్లక్ష్యపు సమాధానాలిచ్చారు. సోలార్ కంపనీలు స్పందించక పోవడంతో అధికారులు పలుమార్లు నోటీసులు అందజేసి జిల్లా అధికారుల అదేశాల మేరకు సోలార్ కంపనీలకు పన్ను డిమాండ్ నోటీసులను అందజేసింది.




FORM NO.VI
[ See Rule 5 (3) ]
PROCEEDINGS OF THE LOKAYUKTA OF TELANGANA
#5-9-49,BASHEERBAGH, HYDERABAD-500 063.
NOTICE.No.1221/2025/B1/LOK/10639/2025/Date: 19.12.2025

To
Sri Kanchari Brahmam,
S/o. Mallaiah,
H.No. 4-8/1,
Alladurg Village & Mandal,
Medak District - 502 269,
Mobile No. 96181 68234.

Sir/Madam

Ref :- Complaint No: 1221/2025/B1

* * *

1. Your complaint dated 27.11.2025 against the District Collector registered as Complaint No. 1221/2025/B1 stands posted to 09.02.2026 at 11.00 AM. for preliminary verification by the Hon'ble Lokayukta/Upa Lokayukta.
2. You are hereby informed that you may appear in person at the time mentioned above with if you wish to be heard at the time of such preliminary verification.
3. You may take the assistance of a legal practitioner to present your case.
4. If you fail to appear as aforesaid either in person or through a legal practitioner, the matter will be decided in your absence.

REGISTRAR

# వచ్చేది మన ప్రభుత్వమే

- మాజీ మంత్రి హరీష్ రావు
- ఇస్నాపూర్ మున్సిపల్ ఎన్నికలపై రీవ్యూ మీటింగ్







**పటాన్ చెరు, ఫిబ్రవరి 6 (సిరి న్యూస్):** వచ్చేది మన ప్రభుత్వమే అని అప్పటి వరకు అందరూ కలిసి పార్టీ కోసం పని చేయాలని మాజీ మంత్రి హరీష్‌రావు స్పష్టం చేశారు. శుక్రవారం నాడు పటాన్ చెరు మండల ఇంచార్జ్ మాజీ జెడ్పీటీసీ గడీల శ్రీకాంత్ గౌడ్ నివాసంలో ఎంఎల్సీ భూపాల్ రెడ్డి, నియోజకవర్గ కో ఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి తో ఇస్నాపూర్ మున్సిపల్ ఎన్నికల రివ్యూ మీటింగ్ లో ఆయన మాట్లాడారు. అనంతరం, ఇస్నాపూర్ జగన్నాథ్ స్వామి ఆలయంలో స్వామి వారిని దర్శించుకొని స్థానిక మహిళా సోదరీ మణులతో ముఖ ముఖీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈ రాష్ట్రంలో పదేండ్ల కేసీఆర్ గారి పాలన చూశారని, ఈ రెండేళ్ల కాంగ్రెస్ పాలన చూస్తున్నారు. ఈ మధ్య కొంత మంది పంచాయతీ సెక్రటరీ లు, ఉద్యోగులు నా దగ్గరకు వచ్చి వాళ్ళ బాధలు చెప్పు కున్నారని వివరించారు. వాళ్లతో నేను ఒక్కటే మాట అన్నా.. మీకు ఉద్యోగాలు ఇచ్చింది కేసీఆర్, పర్మినెంట్ చేసింది కేసీఆర్, జీతాలు పెంచింది కేసీఆర్ అని ఆయన గుర్తు చేశారు. కానీ ఆయన్ను ఓడగొట్టి కాంగ్రెస్ ను గెలిపించింది మీరే కదా అని అన్నారు. రేవంత్ రెడ్డి మాటలు నమ్మి మోస పోయామని ఇప్పుడు వాళ్ళు బాధ పడుతున్నారు. కేసీఆర్ ఉన్నప్పుడే బాగుండేదని అన్ని వర్గాల ప్రజలు ఇప్పుడు గ్రహిస్తున్నారన్నారు. రూ. 200 ఉన్న పెన్షన్ రూ. 2000 చేసింది కేసీఆర్. రేవంత్ రెడ్డి రూ. 4000 ఇస్తానని చెప్పి మోసం చేశాడన్నారు. ఈ 24 నెలల్లో ఒక్కో అవ్వ తాత కు కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 52,000 బాకీ పడింది. అత్తా కోడలు ఇద్దరికీ రూ. 2500 ఇస్తానని చెప్పి ఇద్దరికీ మొండిచేయి చూపించాడని విమర్శించారు. ఉన్న కేసీఆర్ కిట్ బంద్ పెట్టాడని, కళ్యాణ లక్ష్మి కింద తులం బంగారం ఇస్తానని ఆశ పెట్టి, కేసీఆర్ ఇచ్చే లక్ష రూపాయల చెక్కును కూడా నెలల తరబడి ఆపుతున్నాడని విమర్శించారు. కేసీఆర్ రాక ముందు ఇస్నాపూర్ లో పవర్ హాలిడేస్ ఉండేవి. కేసీఆర్ వచ్చాక 24 గంటల కరెంట్ ఇవ్వడంతో.. ఇక్కడ పరిశ్రమల్లో ఓటీ లు దొరికి నాలుగు రూపాయలు సంపాదించుకున్నారన్నారు. ఇప్పుడు మళ్ళీ కరెంట్ కోతలు మొదల య్యాయిని ఆరోపించారు. ఫ్రీ బస్సు అని చెప్పి ఆటో వాళ్ళ పొట్ట కొట్టారన్నారు. మగోళ్లకు డబల్ టికెట్ రేట్లు పెట్టి బాదుతున్నారు. కేసీఆర్ చావు నోట్లో తలపెట్టి తెలంగాణ తెచ్చిన మహనీయుడు. అలాంటి పెద్దమనిషిని పట్టుకుని రేవంత్ రెడ్డి నోటి కొచ్చినట్టు మాట్లాడుతున్నారని విమర్శించారు. అసెంబ్లీలో పెన్షన్ ఎప్పుడు ఇస్తావ్ అని అడిగితే.. నీ లాగుల తొండలు తీస్తా అంటాడు. మహిళలకు 2500 అడిగితే పేగులు తీసి మెడలో వేసుకుంటా అంటాడు. తులం బంగారం ఏది అని అడిగితే గుడ్లు పీకి గోటీలు ఆడుతా అంటాడు. ఇదేనా ఒక ముఖ్యమంత్రి మాట్లాడే భాష ఇదేనా అని ఆయన ప్రశ్నించారు. బతుకమ్మ చీరలు బంద్, క్రిస్టియన్‌ముస్లిం లకు ఇచ్చే కానుకలు బంద్, రైతు బంధు బంద్, దళిత బంధు బంద్, గొర్రెల పంపిణీ బంద్, ఇలా కేసీఆర్ ఇచ్చిన వన్నీ బంద్ పెట్టిన బండ్ల బాబు రేవంత్ రెడ్డి అని అన్నారు. ఇస్నాపూర్ లో మున్సిపల్ ఎన్నికలు వచ్చాయి. మీకు అందుబాటులో ఉండే వాళ్లకు, మీ భవిష్యత్తును బాగా చూసుకునే వాళ్లకు ఓటెయ్యాలని పిలుపు నిచ్చారు. మనకు అన్నం పెట్టిన కేసీఆర్ ని గుర్తు చేసుకోవాలన్నారు. ఇస్నాపూర్ అభివృద్ధి కొనసాగాలన్నా, పేదల సంక్షేమ పథకాలు మళ్ళీ రావాలన్నా కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించండి. మనల్ని మోసం చేసిన కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలన్నారు.





# కేంద్ర నిధులతో రాష్ట్రాలు అభివృద్ధి చెందాయి

- మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ పార్టీని గెలిపించండి
- నర్సాపూర్ మున్సిపల్ వికాసం కమలంపైనే విశ్వాసం
- కాంగ్రెస్ ప్రభుత్వం లో అనేక కుంభకోణాలు జరిగాయి
- రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు
- ఇందిరమ్మ ఇల్లు అందరికీ ఇవ్వాలి
- ఎంపీ రఘునందన్ రావు

నర్సాపూర్ ఫిబ్రవరి 6( సిరి న్యూస్) : మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా శుక్రవారం నర్సాపూర్ పట్టణంలో బీజేపీ మున్సిపల్ విజయ సంకల్ప సభ నిర్వహించారు ఈ సభకు ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామ్ చందర్ రావు మెదక్ ఎంపీ రఘునందన్ రావు పాల్గొన్నారు. రామచంద్రరావు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో మున్సిపాలిటీలో పన్నులను పెంచిందని మున్సిపాలిటీలో అభివృద్ధి కుంటుపడింది అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను మర్చిపోయిందని ప్రజలను హామీలతో మోసం చేసిందని కుంటలు ,కొండలు, సిమెంటు, బొగ్గు కుంభ కోణాలు జరిగాయి ప్రతి మంత్రుల పైన కోట్లాది రూపాయల కుంభకోణాలు ఉన్నాయని కాలేశ్వరం పై జరిగిన అవినీతిని బయటపెట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి సవాలు చేశారు కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ ఇండ్లు అదరికి ఇవ్వలేదు కొందరి మాత్రమే ఇచ్చింది నర్సాపూర్ డబుల్ బెడ్ రూమ్ పంపిణీ చేయాలి అని డిమాండ్ చేశారు అవినీతి ఆగాలంటే నర్సాపూర్ లో బిజెపి జెండా ఎగరాలని అన్నారు. ప్రజలకు 5 కిలోల బియ్యం కేంద్ర ప్రభుత్వం ఇచ్చిందని రాష్ట్రాలకు భారతీయ జనతా పార్టీ ఎన్నో నిధులు మంజూరు చేశారని అని అన్నారు .

### నర్సాపూర్ లో కాంగ్రెస్ పార్టీలో సుతి లేదు

రఘునందన్ రావు మాట్లాడుతూ నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీలో సుతి లేని సంసారం నడుస్తుందని అన్నారు ఇప్పటి వరకు నర్సాపూర్ లో డబుల్ బెడ్ రూమ్ లు పంపిణీ చేయలేరు ఇందిరమ్మ ఇండ్లు కొందరికే ఇచ్చి ఆ ఇండ్ల పేరుతో పబ్బం గడుపుకోవాలని చూస్తుంది ఇప్పటికీ ఎంత మందికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చారో చెప్పాలి అన్నారు నర్సాపూర్ నియోజకవర్గ లో మూడు కుటుంబాలు శాసిస్తున్నాయి అన్నారు కుంటలు చెరువులు గవర్నమెంటు భూములు ఎలా కబ్జా చేయాలో అనే ధ్యాస తప్ప నర్సాపూర్ అభివృద్ధి పై ఎలాంటి దృష్టి లేదు అన్నారు బీజేపీ కార్యకర్తలను బెదిరిస్తున్నారు వారి జోలికి వస్తే ఊరుకోమని అన్నారు. నర్సాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ పార్టీ బలపరచి 15 మంది అభ్యర్థులను కమలం పువ్వు కు ఓటి వేసి గెలిపించాలని నర్సాపూర్ మున్సిపాలిటీ పై బీజేపీ జెండా ఎగరాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మల్లేష్ కు మాజీ మున్సిపల్ చైర్మన్ మురళి యాదవ్, పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# నర్సాపూర్‌లో బీఆర్ఎస్ హయాంలో చేసిన అభివృద్ధి కనిపిస్తుంది

- మీరు చేసిన అభివృద్ధి చూపించండి
- కాంగ్రేస్, బీజేపీ చేసింది ఏమి లేదు
- ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి







**నర్సాపూర్, ఫిబ్రవరి 6 (సిరి న్యూస్) :** నర్సాపూర్ మున్సిపల్ ఎన్నికల లో భాగంగా శుక్రవారం పట్టణంలో 10,11,12 వార్డులలో టిఆర్ఎస్ ప్రచారం జోరుగా సాగింది బీఆర్ఎస్ అభ్యర్థులు కండెల రాజు (బుల్లెట్), తొంట వినయ్, సమీనా బేగంల తరుపున ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డులను చూపుతూ కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలి అని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నర్సాపూర్ మున్సిపాలిటీలో బీఆర్ఎస్ హయాంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో ఇంటింటికి మిషన్ భగీరథ నల్లాలు, ఆర్టీసీ బస్ డిపో, రూ.12 కోట్లతో వాటర్ ట్యాంకులు, చెరువు పునరుద్దరణ, వెజ్ ఆండ్ నాన్ వెజ్ మార్కెట్, మున్సిపల్ భవనం, స్మశాన వాటిక, దోబిగాడ్, అర్బన్ పార్క్ అభివృధి సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజ్, స్మశాన వాటికకు అభివృద్ధి పనులను చేపట్టామని గుర్తుచేశారు. బీఆర్ఎస్ హయాంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ లు, వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్, ఎస్సీ, బీసీ కమ్యూనిటీ హాల్,మున్సిపాలిటీ భవనం ను కాంగ్రెస్ ప్రభుత్వం పెండింగ్ లో పెట్టిందని మండిపడ్డారు. అలాగే నర్సాపూర్ డివిజన్ ఏర్పాటు చేశామని వెల్లడించారు. గడిచిన రెండెండ్ల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం నర్సాపూర్ మున్సిపాలిటీకి ఏం చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు. బీజేపీ ప్రభుత్వం ఒక్క నయా పైసా కూడా మున్సిపల్ అభివృద్ధికి తీసుకురాలేరు. బీజేపీ ప్రభుత్వం లో నిత్యవసర వస్తువుల ధరలు, పెట్రోల్, డీజీల్, గ్యాస్ ధరలను పెంచిందని అన్నారు. ఈ ఎన్నికల్లో ప్రచారం మీరు చేసిన అభివృధి చూపి ఓట్లు అడగాలి అని కాంగ్రేస్, బీజేపీ పార్టీలకు సవాలు విసిరారు నర్సాపూర్ మున్సిపాలిటీకి రెండు పార్టీల వలన అభివృద్ధి కుంటుపడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలను, 420 హామీలు నెరవేరుస్తామని మోసం చేశారని మండిపడ్డారు. కేసీఆర్ ఇచ్చిన పథకాలకు రెట్టింపు ఇస్తామని మాయమాటలు చెప్పి నేడు అధికారంలోకి వచ్చి జనాలను మోసం చేసింది అని ఎద్దేవా చేశారు. మహిళలకు బస్సు ప్రయాణం ఉచితం అని చెప్పి నేడు పురుషులకు బస్సు ఛార్జీలు పెంచారని గుర్తు చేశారు. సొంత స్థలం ఉన్న వారికి ఇండ్లు కట్టుకోడానికి రూ.5 లక్షలు ఇప్పిస్తానని హామి ఇచ్చారని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సంతోష్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ అశోక్ గౌడ్, జడ్పీ కోఆప్షన్ మాజీ సభ్యులు మన్సూర్, మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, బీఆర్ఎస్ నాయకులు నాగరాజు గౌడ్, శ్రవణ్ కుమార్, జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



# మద్యం, డబ్బులు పంపిణీ అరికట్టాలి

- మున్సిపల్ ఎన్నికల్లో పటిష్ట
- బందోబస్తు నిర్వహించాలి
- జిల్లా అదనపు ఎస్పీ మహేందర్






**నర్సాపూర్ ఫిబ్రవరి 6 (సిరి న్యూస్)** మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను శుక్రవారం జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ బాలుర పాఠశాల, శివాలయం కాలనీ ప్రాథమిక పాఠశాల పరిధిలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలతో పాటు, బీవీఆర్ఐటీ లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ , కౌంటింగ్ కేంద్రాలను సందర్శించారు. అక్కడ చేపట్టిన మౌలిక వసతులు, భద్రతా ఏర్పాట్లు, సిబ్బంది ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు.ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, సజావుగా, పారదర్శకంగా నిర్వహించడమే లక్ష్యంగా ఈ పరిశీలన చేపట్టినట్లు అదనపు ఎస్పీ తెలిపారు. పోలింగ్ రోజున ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల భద్రతా ఏర్పాట్లపై నర్సాపూర్ సీఐ శ్రీ జాన్ రెడ్డిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ సిబ్బంది సమన్వయంతో అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల పరిధిలో 100 మీటర్ల నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని, గుంపులుగా ఉండడం అనుమానాస్పద కదలికలు పర్యవేక్షించాలి నిరంతర నిఘా కొనసాగించాలని తెలిపారు. డబ్బు, మద్యం, బహుమతుల ద్వారా ఓటర్లను ప్రభావితం చేయడం చట్టవిరుద్ధమని హెచ్చరిస్తూ, అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అలాగే నర్సాపూర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన ఎస్ఎస్టి చెక్‌పోస్ట్‌ను పరిశీలించి, ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సిబ్బందికి సూచించారు.




# తూప్రాన్ గీతా విద్యా సంస్థలకు అంతర్జాతీయ అవార్డ



**తూప్రాన్ ఫిబ్రవరి 06 సిరి న్యూస్**తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని గీతా విద్యా సంస్థలకు గురువారం రోజు అంతర్జాతీయ స్థాయిలో అవార్డ్ దక్కింది దుబాయిలో జరిగిన అంతర్జాతీయ విద్యా సదస్సు 2026 లో గీతా విద్యా సంస్థల చైర్ పర్సన్ పి. ఉష డైరెక్టర్ పి.భరత్ లు ఈ అవార్డును అందుకున్నారు.. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పి.రామాంజనేయులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్య సురక్షితమైన వాతావరణం అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు విద్యార్థుల సమగ్ర వికాసానికి ప్రాధాన్యతనిస్తూ అత్యాధునిక మౌలిక సదుపాయాలు క్రమశిక్షణ నైతిక విలువలు ,సాంకేతికను ఉపయోగించడం మరియు విద్యార్థి తల్లిదండ్రులతో బలమైన అనుబంధం కలిగి ఉండడం అనే ప్రధాన అంశాలను కలిగి ఉన్న విద్యాసంస్థలుగా గీతా విద్యాసంస్థలకు ప్రతిష్టాత్మక గ్లోబల్ ఎడ్యుకేషన్ సమ్మిట్ 2026 అవార్డ్ దక్కిందన్నారు.. 33 ఏళ్లుగా ఎంతో నిబద్ధతతో విలువ ఆధారిత విద్యను అందిస్తున్నామన్నారు.. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్లు




బి.రాఘవేందర్ గౌడ్ కె.నారాయణ గుప్త పి.మౌనిక ప్రిన్సిపాల్ రజనీష్ గౌతమ్ ఇంచార్జి ప్రిన్సిపాల్ ప్రేమ్ రాజ్ వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వర్ ఉపాధ్యాయులు పేరెంట్స్ ప్రముఖులు అభినందనలు తెలియజేశారు.

ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు

# బహుమతులు అందజేసిన వెల్దుర్తి సర్పంచ్



**వెల్దుర్తి,ఫిబ్రవరి 06, (సిరి న్యూస్)** కార్పొరేట్ పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలలోనే మంచి బోధన అందుతుందని వెల్దుర్తి సర్పంచ్ దండెం ఆదర్శ్ అన్నారు. శుక్రవారం వెల్దుర్తి కేజీవిపి పాఠశాలలో జరిగిన వార్షికోత్సవ వేడుకలలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి న విద్యార్థులు ప్రస్తుత సమాజంలో ప్రభుత్వ ఉద్యోగ రంగాల్లో మంచి స్థానాల్లో స్థిరపడ్డారని అన్నారు. అంతేకాకుండా సమాజంలో మంచి విలువలతో కూడిన సత్ సంబంధాలు కలిగి ఉంటున్నారని ఆయన అన్నారు. పాఠశాలలో విద్యార్థులు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.పలురంగాల్లో విద్యార్థులు కనబరిచిన ప్రతిభకు సర్పంచ్ పాఠశాల ఎస్వోలు ఫాతిమా, కృష్ణ తేజలు, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

# ముందస్తుగా పోలీస్ బలగాల ఫ్లాగ్ మార్చ్



**తూప్రాన్ ఫిబ్రవరి 06 సిరి న్యూస్** తూప్రాన్ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో తూప్రాన్ పట్టణంలో పోలీస్ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు ఈ ఫ్లాగ్ మార్చ్‌లో తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ తూప్రాన్ సీఐ రంగాకృష్ణ రామాయంపేట నర్సాపూర్ సీఐలు తూప్రాన్ సర్కిల్‌కు సంబంధించిన ఎస్ఐలు మరియు సిబ్బంది పాల్గొన్నారు ఫ్లాగ్ మార్చ్ సందర్భంగా తూప్రాన్ ప్రజలకు ఎలాంటి ప్రలోభాలకు భయాలకు లోనుకాకుండా స్వేచ్ఛాయుతంగా న్యాయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని అవగాహన కల్పించడం కోసం నిర్వహించడం జరుగుతుందని పోలింగ్ రోజున శాంతియుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు పోలీసు బలగాలు 24 గంటలు రక్షణ కల్పిస్తామని తెలియపరుస్తున్న తూప్రాన్ పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# నర్సాపూర్ అభివృద్ధే కాంగ్రెస్ లక్ష్యం

- ఆవుల రాజిరెడ్డి
- 1వార్డ్ అభివృద్ధి నా బాధ్యత




**నర్సాపూర్ ఫిబ్రవరి 6 (సిరి న్యూస్)** నర్సాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా శుక్రవారం పట్టణంలోని 1వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి M. నర్సమ్మ కు మద్దతుగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ, ప్రతి ఇంటిలో ఉన్న సమస్యను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీతో ప్రజాపాలన 1వ వార్డు అభివృద్ధిని ప్రాధాన్యంగా తీసుకుని తాగునీరు, రహదారులు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం వంటి మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం మా సంకల్పం" అని తెలిపారు. వార్డులో వీధి లైటింగ్ బలోపేతం, సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా భద్రత పెంపు, మహిళల స్వావలంబన యువత కోసం ఉద్యోగ అవకాశాలు వార్డ్ కీ ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ పారదర్శకంగా అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ప్రజల ఆశీర్వాదంతో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించి, 1వ వార్డును ఆదర్శవంతమైన వార్డుగా తీర్చిదిద్దుతామని ఆవుల రాజిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. చేయి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత భారీ సంఖ్యలో పాల్గొన్నారు.









**బగలాముఖీ అమ్మవారికి పల్లకిసేవ**

శివ్వంపేట శ్రీబగలాముఖీ శక్తిపీఠం తృతీయ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా అమ్మవారి ఉపాసకులు శాస్త్రుల వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో, బగలాముఖీ ట్రస్టు సభ్యుల సహకారంతో భక్తుల ఆనందోత్సవాల మధ్య శుక్రవారం బగలాముఖీ అమ్మవారికి పల్లకిసేవను నిర్వహించడం జరిగింది. భక్తుల జయజయ ధ్వనుల మధ్య నిర్వహించిన పల్లకిసేవలో బగలాముఖీ ట్రస్టు చైర్మన్ వెంకటేశ్వర శర్మ దంపతులతో పాటు శక్తిపీఠం పబ్బ రమేష్ గుప్త, మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్‌గుప్త, పత్రాల శ్రీనివాస్ గౌడ్, దేవదత్తు శర్మ, వెంకన్న శర్మ పల్లకిమోసి అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి,జిల్లా గ్రంధాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి, రైతుసమన్వయ సమితి మాజీ అధ్యక్షులు హంసాన్ పల్లి నర్సింహా రెడ్డి,మొలుగు నాగేశ్వర రావు, మండల పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్, కొడకంచి శ్రీనివాస్ గౌడ్, రవీందర్ గౌడ్, సర్పంచులు వెంకటేశ్వర్, నారాయణరావు,బ్యాగరి నర్సయ్య, ప్రవీణ్ గౌడ్, మర్రి సుజాత కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు కృష్ణారావు శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ కన్నారం దుర్గేష్,బాసంపల్లి రామ గౌడ్, కొండల్, పోచగౌడ్, పత్రాల త్రినేష్ గౌడ్, ప్రశాంత్ గౌడ్, డాక్టర్ సంద్ర సుదర్శన్, శివంపేట్ మండలంలోని పలు గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

# ఎటు చూసిన జనమే..
# బగలాముఖీ నామస్మరణమే

- **ఘనంగా బగలాముఖి శక్తిపీఠం తృతీయ వార్షికోత్సవం**
- **ముఖ్య అతిథులుగా పుష్పగిరి జగద్గురు మహా సంస్థానం పీఠాధీశులు శ్రీశ్రీశ్రీ విద్యాశంకర భారతిస్వామి**

**శివ్వంపేట ఫిబ్రవరి 6(సిరి న్యూస్) :**సాక్షాత్తు శివుడే శివ్వంపేటకు వచ్చాడని, సకల గురుమండలమంతా శివ్వంపేటలోనే ప్రతిష్టించబడిందని పుష్పగిరి మహాసంస్థానం పీఠాధీశ్వరులు శ్రీశ్రీ విద్యాశంకర భారతి మహాస్వామి అన్నారు. అత్యంత శక్తిపీఠాలలో ఒకటైన మెదక్ జిల్లా శివ్వంపేట శ్రీబగలాముఖీ శక్తి పీఠంలో బగలాముఖీ అమ్మవారి జన్మోత్సవ వేడుకలు, శక్తిపీఠం తృతీయ వార్షికోత్సవ వేడుకలు బగలాముఖీ ట్రస్టు ఆధ్వర్యంలో అమ్మవారి ఉపాసకులు, బ్రహ్మర్షి శాస్త్రుల లక్ష్మీవెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో శుక్రవారం అత్యంత భక్తి శ్రద్దలతో ఎటు చూసిన అమ్మవారి భక్తజన సందోహంతో,శక్తిపీఠం పరిసరాలన్ని బగలాముఖీ నామస్మరణతో మార్మోగిపోయింది.

## సువాసీనులతో అమ్మవారికి మహాహరిద్రార్చన

గణపతిపూజ, పుణ్యాహావచనము,ప్రధాన దేవతా మండప స్థాపన,అగ్నిప్రతిష్ట అనంతరం భక్తుల జయజయ ధ్వనుల మధ్య అమ్మవారికి అత్యంత ప్రీతి పాత్రమైన పసుపుతో వెయ్యి మంది సువాసీనులతో బగలాముఖీ అమ్మవారికి మహాహరిద్రార్చన వెయ్యి నామర్చనలతో కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది.మహామంత్ర హావనము, మంగళహారతి, మహా మంగళనీరాజనం, భక్తులకు అమ్మవారి ప్రసాదలను అందజేశారు.







## ముఖ్య అతిథులుగా పుష్పగిరి విద్యాశంకర భారతిస్వామి



బగలాముఖీ అమ్మవారి జన్మోత్సవ,బ్రహ్మోత్సవ వేడుకలకు పుష్పగిరి జగద్గురు మహా సంస్థానం పీఠాధీశులు శ్రీశ్రీశ్రీ విద్యాశంకర భారతి మహాస్వామి ముఖ్య అతిథులుగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థలదాతలు పబ్బ రమేష్ గుప్త, స్వరూప, పబ్బ మహేష్ గుప్త, స్వాతి, విగ్రహాదాతలు రమ, తిరుపతిరెడ్డి దంపతులు అమ్మవారికి విశేషపూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. స్థలదాత పబ్బ రమేష్ గుప్త, స్వరూప కుటుంబ సభ్యులు మరియు వెంకటరెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు.





# ప్రజల సంక్షేమం క్షేమం బీఆర్ఎస్ లక్ష్యం

**సంగారెడ్డి ఫిబ్రవరి 6 (సిరి న్యూస్)** సంగారెడ్డి పట్టణం 15వ వార్డులో బిఆర్ఎస్ ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగుతోంది. బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి అశ్విని - శ్రవణ్ కుమార్ కు మద్దతుగా నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమానికి సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ.900 కోట్ల రూపాయలతో సాగిన అభివృద్ధి పనులే నేటికీ కనిపిస్తున్నాయని, గత రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి శూన్యమని తీవ్ర విమర్శలు చేశారు.ప్రజల సంక్షేమం, క్షేమమే బిఆర్ఎస్ లక్ష్యమని, అభివృద్ధి కావాలంటే మళ్లీ బిఆర్ఎస్కే అవకాశం ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ TNGOs రాష్ట్ర అధ్యక్షులు మామిళ్ళ రాజేందర్ రెడ్డి, మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, ఇంచార్జి రాజనర్సు, డా. శ్రీహరి, మందుల వరలక్ష్మి, ఎస్కే రషీద్, విఠల్, మల్ల గౌడ్తో పాటు వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# ఇస్నాపూర్‌లో ఎన్నికల ఉద్రిక్తత

- కాంగ్రెస్ ప్రచారాన్ని అడ్డుకున్న బీఆర్ఎస్ అనుచరులు..
- పోస్టర్లు చింపివేత.. పోలీసులకు ఫిర్యాదు..










**పటాన్ చెరు, ఫిబ్రవరి 6 (సిరి న్యూస్):** ఇస్నాపూర్ మున్సిపాలిటీ 11వ వార్డులో ఎన్నికల ప్రచారం సందర్భంగా శుక్రవారం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శోభా కృష్ణారెడ్డి నిర్వహిస్తున్న ప్రచారాన్ని బీఆర్ఎస్ పార్టీకి చెందిన అనుచరులు అడ్డుకున్నట్లు ఆరోపణలు వచ్చాయి. ప్రచార వాహనాలను అడ్డుకోవడం, కాంగ్రెస్ పార్టీ పోస్టర్లు, బ్యానర్లు చింపి వేయడం, కార్యకర్తలను బెదిరించడం వంటి ఘటనలు చోటు చేసుకోవడంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. కొంతసేపు రెండు పార్టీల కార్యకర్తల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఈ ఘటనపై స్పందించిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శోభా కృష్ణారెడ్డి, ప్రజాస్వామ్య పద్ధతిలో జరుగుతున్న తమ ప్రచారాన్ని ఉద్దేశ పూర్వకంగా అడ్డు కుంటున్నారని ఆరోపించారు. పోస్టర్లు చింపి వేసిన ఫోటోలు, ప్రచారాన్ని అడ్డుకున్న దృశ్యాలను సాక్ష్యాలుగా సమర్పిస్తూ పటాన్ చెరువు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు తెలుస్తోంది. ఎన్నికల నేపథ్యంలో ఆ ప్రాంతంలో భద్రతను కట్టుదిట్టం చేశారు. ఇదే విషయంపై శోభా కృష్ణారెడ్డి మాట్లాడుతూ,ఓడి పోతామనే భయంతోనే బీఆర్ఎస్ నేతలు విష ప్రచారం చేస్తూ, మా ప్రచారాన్ని అడ్డుకుని దాడులకు పాల్పడుతున్నారన్నారు. చిల్లర రాజకీయాలకు దిగుతున్నారని ఆరోపించారు. వారు చేస్తున్న కుట్రలు, కుతంత్రాలన్నీ ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. తాను గ్రామానికి చేసిన సేవలు ప్రజలకు తెలుసు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో ఓటర్ దేవుళ్లు తననే ఆశీర్వదిస్తారని నమ్మకం ఉందని అన్నారు.

# ఐదు మున్సిపాలిటీలలో ఎగిరేది గులాబీ జెండానే



- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి నాయకత్వంలో
- ప్రతి ఇంటికి సంక్షేమం.. ప్రతి వార్డులో అభివృద్ధి
- రుద్రారంలో ఇంటింటి ప్రచారం నిర్వహించిన గూడెం మధుసూదన్ రెడ్డి

**పటాన్ చెరు, ఫిబ్రవరి 6,(సిరి న్యూస్)** నియోజకవర్గ పరిధిలోని ఐదు మున్సిపాలిటీలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు భారీ మెజారిటీతో విజయం సాధించడం ఖాయమని.. ప్రజలందరూ మాజీ సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇస్నాపూర్ మున్సిపల్ పరిధి లోని రుద్రారం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రుద్రారం గ్రామ పరిధిలోని ప్రతి వార్డులో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి నాయకత్వంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ఆయన వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. దొంగ హామీలు బూటకపు ప్రకటనలతో అధికారంలోకి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం రెండేళ్లుగా ప్రజలను మోసగిస్తూనే ఉందని దుయ్యబట్టారు. ప్రజలకు మెరుగైన పరిపాలన కావాలంటే 11న జరుగనున్న మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మాజీ ఎంపీపీ గాయత్రి పాండు, బిఆర్ఎస్ అభ్యర్థులు బేగరి పాండు, వెంకటేష్, సాయిబాబు, వడ్డే రాజు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మహనీయుల విగ్రహాల ఏర్పాటు పై ఇరు వర్గాల మధ్య ఘర్షణ



**రామ చ ంద్రాపుర ం( సిరి న్యూస్ 06):** సంగారెడ్డి జిల్లా తెల్లాపూర్‌లో మహనీయుల విగ్రహాల ఏర్పాటు పై ఇరు వర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. తెల్లాపూర్ సర్కిల్ వద్ద శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ప్రతిష్ఠించిన 10 రోజులకే, అదే ప్రదేశంలో శివాజీ మహారాజ్ విగ్రహం పక్కనే జ్యోతిభా పూలే విగ్రహం పెట్టడంతో ఘర్షణ చోటుచేసుకుంది. దీంతో ఉదయం నుండి రెండు వర్గాల మధ్య ఘర్షణ మొదలై తారా స్థాయికి చేరుకుంది. ఒకానొక సమయంలో ఓ వర్గం వారు పూలే విగ్రహాన్ని కూల్చివేసే ప్రయత్నం చేయడంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. దీంతో పోలీసులు అక్కడికి చేరుకొని రెండు వర్గాల వారిని అక్కడి నుండి పంపించారు. ఇరు వర్గాల వారు సామరస్యకంగా చర్చించుకొని సమస్యను పరిష్కరించుకోవాలని, నిబంధనలను ఉల్లంఘించి చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకూడదని హెచ్చరించారు. మహనీయులను అవమాన పరిచే విధంగా ప్రవర్తించకుండా ఆదర్శంగా నడుచుకోవాలని తెల్లాపూర్ పెద్దలు కోరారు. విగ్రహాలను కాలితో తన్నడానికి ప్రయత్నించిన వారు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# అభి వృద్ధే ఎజెండా గా బి ఆర్ ఎస్ ప్రచారం

- ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలో బి ఆర్ ఎస్ విస్తృత ప్రచారం



**పటాన్ చెరు, ఫిబ్రవరి, 6, (సిరి న్యూస్):** ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని రుద్రారం గ్రామం 23, 24, 25, 26 వార్డుల్లో మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ప్రజా సమరానికి నాంది పలికిన బీఆర్ఎస్ శ్రేణులు. మున్సిపల్ ఇంచార్జ్ ఎర్రోళ్ల శ్రీనివాస్ తో కలిసి ప్రజల మధ్యకు వచ్చిన మాద్రి పృథ్వీరాజ్ అభివృద్ధే అజెండాగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తెలంగాణ సాధించిన పార్టీగా, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ-అభివృద్ధి పథకాలను ప్రజలకు గుర్తు చేస్తూ, రుద్రారం గ్రామ భవిష్యత్తు బీఆర్ఎస్ చేతుల్లోనే సురక్షితమని స్పష్టం చేశారు. అసత్యపు మాటలు, అవకాశవాద రాజకీయాలకు చోటు లేదని, ప్రజల పక్షాన నిలబడి పనిచేసే పార్టీ బీఆర్ఎస్ ఒక్కటేనని ఈ సందర్భంగా హితవు పలికారు.

## మాజీ మంత్రి హరీష్ రావు సమక్షంలో బీఆర్ఎస్ లో చేరిన పటాన్ చెరు కాంగ్రెస్

# సీనియర్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు

- పటాన్ చెరు కాంగ్రెస్ కి భారీ షాక్
- పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మున్సిపాలిటీలు క్లీన్ స్వీప్



**పటాన్ చెరు, ఫిబ్రవరి 6, (సిరి న్యూస్):** మున్సిపల్ ఎన్నికల వేళ పటాన్ చెరు నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీకి ఊహించని షాక్ తగిలింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మాజీ ఎంపీపీలు దేవానందం, యాదగిరి యాదవ్, వెంకట్ రెడ్డి, దశరథ్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండుర ంగారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, అమీన్పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్ లతో పాటు 500 మంది కార్యకర్తలు మాజీ మంత్రి వర్యులు తన్నీరు హరీష్ రావు నాయకత్వంలో బి ఆర్ ఎస్ పార్టీలో చేరారు. పార్టీ కండువా కప్పి సాదర స్వాగతం పలికారు. తెలంగాణ తొలి ముఖ్య మంత్రి కేసీఆర్ గారి నాయకత్వంలో పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మున్సిపాలిటీలను బిఆర్ఎస్ క్లీన్ స్వీప్ చేస్తుందని ఆయన ఆశాభవం వ్యక్తం చేశారు.



## మాజీ మంత్రి హరీష్ రావు సమక్షంలో

# బిఆర్ఎస్ లో చేరిన యువత



**రామచంద్రపురం(సిరి న్యూస్ 06):** మున్సిపల్ ఎన్నికల వేళ పటాన్చెరు నియోజకవర్గంలోని ఎమ్మెల్యే GMR యువసేన, తో పాటు యువకులు మాజీ మంత్రి వర్యులు తన్నీరు హరీష్ రావు నాయకత్వంలో బి ఆర్ ఎస్ పార్టీలో చేరారు. పార్టీ కండువా కప్పి సాదర స్వాగతం పలికారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మున్సిపాలిటీలను బిఆర్ఎస్ క్లీన్ స్వీప్ చేస్తుందని ఆయన ఆశాభవం వ్యక్తం చేశారు. ఈ చేరికలో పోరెడ్డి ప్రశాంత్ రెడ్డి, ఐలేష్ యాదవ్ పాల్గొన్నారు.

## కుక్కల దాడి.. బాలుడికి తీవ్రగాయాలు

**పటాన్ చెరు, ఫిబ్రవరి 6 (సిరి న్యూస్):** ఇంద్రేశం మున్సిపాలిటీ శుక్రవారం నాడు పరిధిలో వీధి కుక్కల దాడి ఘటన కలకలం రేపింది. స్థానికులు తెలిపిన ప్రకారం.. శివ (5) అనే బాలుడిపై అయిదు వీధి కుక్కలు ఒక్కసారిగా దాడి చేయడంతో బాలుడికి తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు వెంటనే స్పందించి తీవ్రంగా గాయపడిన బాలుడిని స్థానిక ఆస్పత్రికి, ఆ తర్వాత మెరుగైన చికిత్స నిమిత్తం బాలుడిని పటాన్ చెరు ఏరియా ఆసుపత్రికి తరలించారు.







# 1వ వార్డులో కారు దే
# జోరు అంటున్న ఓటర్లు

**తూప్రాన్ ఫిబ్రవరి 06 సిరి న్యూస్ :** తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని 1వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేస్తున్న బొంది రజిని రవీందర్ గౌడ్ తనదైన శైలిలో ప్రచారం నిర్వహిస్తున్నారు ఇంటింటి ప్రచారం మహిళలతో ఆప్యాయత అనురాగాలతో మాట్లాడే విధానానికి 1వ వార్డు ప్రజలు ఆమె పైన చూపిస్తున్న ప్రేమ ఆదరణ మాటల్లో చెప్పలేని ఆప్యాయత అనురాగాలతో మాట్లాడే విధానానికి ఆమె మరింత ఉత్సాహంగా ప్రచారం నిర్వహిస్తు న్నారు బొంది రజిని రవీందర్ గౌడ్ మాట్లాడుతూ నాకన్నా ముందు నా భర్త రవీందర్ గౌడ్ 1వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ గా పోటీ చేసి భారీ మెజారి టీతో గెలిచిన తర్వాత తూప్రాన్ మున్సిపల్ తొలి చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన తర్వాత తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని 16రు వార్డులలో చేసినటు వంటి అభివృద్ధికి కృషి ఎంతగానో చేశారు అదేవి ధంగా తూప్రాన్ అంటే గతంలో ప్రజలకు ఇబ్బందిక రంగా ఉన్న రోడ్లను మురికి కాల్వలను తొలగించి అండర్ డ్రైనేజ్ సిసి రోడ్లు ఎన్నో అభివృద్ధి కార్యక్ర మాలు చేపట్టడంతో తూప్రాన్ మున్సిపాలిటీని అందమైన పట్టణంగా మార్చిన తీరు ప్రజలకు ఎల్లవే ళలా అందుబాటులో ఉండి ప్రజల కోసం పనిచేసిన నాయకుడిగా గుర్తింపు పొందిన రవీందర్ గౌడ్ 1వ వార్డులో చేసినటువంటి అభివృద్ధి పనులకు ప్రజల ఆశీస్సులు ఎల్లవేళలా మాపైన ఉంటాయని 1 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థినిగా బి ఆర్ ఎస్ పార్టీ నుండి పోటీ చేస్తున్నానని బొంది రజిని రవీందర్ గౌడ్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ ప్రచారం నిర్వహించారు



# మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి
# కాంగ్రెస్ ప్రచారం జోరు







**తూప్రాన్ ఫిబ్రవరి 06 సిరి న్యూస్ :** తూప్రాన్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి సిద్దిపేట జిల్లా అధ్యక్షు రాలు తూముకుంట ఆంక్ష రెడ్డి మున్సిపల్ ఎలక్షన్ ల సందర్భంగా తూప్రాన్ పట్టణంలో ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి వస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఓటర్లను కలుస్తూ సంక్షేమ పథకాలు అమలు చేసిన విధి విధానాల గురించి 14వ వార్డులో కాంగ్రెస్ పార్టీ నుండి కౌన్సిలర్ గా పోటీ చేస్తున్నాన అభ్యర్థిని దుర్గం సబిత నాగేష్ కు మద్దతుగా ప్రచారం నిర్వహించిన గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి మాట్లాడు గృహ జ్యోతి ఉచిత బస్సు ప్రయాణం గ్యాస్ సబ్సిడీ ఇందిరమ్మ ఇండ్లు కొత్త రేషన్ కార్డులు పింఛన్లు వ్యవసాయ పనిముట్లు సంక్షేమ పథకాలు ఎన్నో ఉన్నాయని అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేస్తున్న దుర్గం సబిత నాగేష్ ను భారీ మెజారిటీతోగెలి పించాలని ప్రచారం నిర్వహించారు కార్యక్రమంలో మాజీ ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఎలక్షన్ రెడ్డి మైనారిటీ నాయకుడు అసునుద్దిన్ కాంగ్రెస్ నాయకులు ప్రజలు ప్రచారం నిర్వహించారు

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.





# జోరు అందుకున్న ప్రచారం

■ **11వ వార్డు అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రుక్మిణి గోపాల్ రెడ్డి ని గెలిపించండి**

**నారాయణ్ ఖేడ్ ఫిబ్రవరి 06 (సిరి న్యూస్)** మున్సిపాలిటీలు అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని.. నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రుక్మిణి గోపాల్ రెడ్డి ప్రచారంలో పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి మార్వాడి గల్లీ లో ప్రచారం నిర్వహించగా ప్రజలు రుక్మిణి గోపాలరెడ్డికి జననిరాజనాలు పలికారు. నారాయణ్ ఖేడ్ 11వ వార్డు అభివృద్ధి జరగాలంటే మీకు ఎల్లవేళలా అందుబాటులో వుంటూ మీ కుటుంబ సభ్యుడిగా నన్ను గెలిపించాలని కోరారు.ప్రచారం లో భాగంగా రుక్మిణి గోపాల్ రెడ్డికి ప్రజల నుండి మంచి ఆదరణ లభిస్తుందన్నారు. ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పథకాలను వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం హాయాంలో నారాయణఖేడ్ మున్సిపాలిటీ అభివృద్ధి పథంలో నడిచిందన్నారు. తాము అందరికీ అందుబాటులో ఉంటూ ప్రజాసేవ చేయాలన్న తపనతో పోటీ చేస్తున్నామని తమను నిండు మనసుతో ఆశీర్వదించాలని రుక్మిణిగోపాల్ రెడ్డి ప్రజలను కోరారు. జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ శెట్కార్. నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి సహాయ సహకారాలతో 11 వార్డును మరింత అభివృద్ధి పథంలో తీసుకెళ్తామని వారు తెలిపారు.





# 12వ వార్డులో కారు ప్రచారంలో జోరు







**తూప్రాన్, ఫిబ్రవరి 06 (సిరి న్యూస్) :** తూప్రాన్ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా శుక్రవారం రోజు బిఆర్ఎఫ్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని బొంది అరుణ వెంకట్ గౌడ్ గడప గడప ప్రచారం నిర్వహించారు బి ఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే అభివృద్ధి జరుగుతుందని ప్రజలు గమనించాలి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక 12వ వార్డులో ఏమైనా పనులు చేపట్టారు అన్న విషయాన్ని ప్రజలు గమనించాలని ఎక్కడైనా ఒక్క సీసీ రోడ్డు అండర్ డ్రైనేజీ పనులు చేయడం జరిగింద బి ఆర్ ఎస్ పార్టీ అధికారంలో ఉండగా ఎన్నో నిధులు వచ్చాయి కానీ అభివృద్ధి జరగక పోవడం ఆశ్చర్యంగా ఉందని ఆమె అన్నారు 12వ వార్డు ప్రజలు మమ్మల్ని పెద్ద మనసుతో ఆశీర్వదించి ఆదరించి బి ఆర్ ఎస్ పార్టీ తరపు నుండి 12వ వార్డు కౌన్సిలర్ గా పోటీ చేస్తున్నాను మీరు ఆశీర్వదించి మీ అమూల్యమైన ఓట్లతో భారీ మెజారిటీతో గెలిపించాలని అమ్ములు అక్కలతో బతుకమ్మ ఆటపాటలతో సార్ కారు కేసీఆర్ ప్రభుత్వం కావాలంటూ ఓటర్లకు విజ్ఞప్తి చేస్తున్నారు బొంది అరుణ వెంకట్ గౌడ్ ప్రచారం నిర్వహించారు ప్రజలను ఆశీర్వదించమని కోరారు ప్రచార కార్యక్రమంలో తూప్రాన్ పట్టణ మహిళా అధ్యక్షురాలు బొడ్డు రమ్య బి ఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రచార కార్యక్రమం నిర్వహించారు

